విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 196 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|

## ఐటీ టవర్ అభివృద్ధిపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం అందజేత..





**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**

శ్రీయుత గౌరవనీయులైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి నమస్కరించి వ్రాయునది.

విషయం. పెద్ద అంబర్ పేట్ జంక్షన్ ప్రాంతంలో ఐటి టవర్ ఏర్పాటు గురించి....

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో మరియు విజయవాడ హైవే వెంట దినదిన అభివృద్ధి చెందుతున్నందున ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడానికి ఓ ఆర్ ఆర్ పెద్ద అంబర్పేట్ జంక్షన్ ప్రాంతంలో ఐటి టవర్ ఏర్పాటు చేసినట్లయితే మరింత అభివృద్ధి సాధించడానికి రేవంత్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
(కొంత పల్లి జైపాల్ రెడ్డి)
అధ్యక్షులు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ
పెద్ద అంబర్ పేట్




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 196 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



## నేడు విశాఖకు ప్రధాని మోడీ

ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

విశాఖపట్టణం,
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని -మిగతా 3 లో




# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహారకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

న్యూఢిల్లీ,
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం -మిగతా 3 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

- ఏసీబీ కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- విచారణకు ఏసీబికి అనుమతించిన హైకోర్టు

హైదరాబాద్
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు -మిగతా 3 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ మెయి రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్మూలాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

హైదరాబాద్,
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, -మిగతా 3 లో

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్



- కేటీఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

హైదరాబాద్,
దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. -మిగతా 3 లో



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

హైదరాబాద్,
ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును -మిగతా 3 లో

## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్



హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,
కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్థ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్థ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో -మిగతా 3 లో

## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక

హైదరాబాద్,
సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. -మిగతా 3 లో



# మరోసారి గురుకులంలో ఫుడ్ పాయిజన్

## 23 మంది విద్యార్థుల అస్వస్థత




హైదరాబాద్,

రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 12గంటలకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 19 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, రాష్ట్రంలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం పెడుతున్నాక కూడా విద్యార్థులు ఎందుకు దవాఖానల పాలవుతున్నారో ప్రభుత్వం చెప్పాలని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకులాలు కాంగ్రెస్ పాలనలో మృత్యు కుహరాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన

## ఏం జరుగుతుందనే ఆరా



హైదరాబాద్,

హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. కేటీఆర్ అరెస్ట్‌పై స్టేను సైతం ఎత్తివేయడంతో టెన్షన్ పెరిగింది. దీంతో నంది నగర్ నివాసంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రి లీగల్ టీమ్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. హై కోర్టు ఫుల్ బెంచ్‌కు వెళ్లాలా సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పుడు ఏసీబీ ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై బీఆర్ఎస్‌లో ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ అరెస్ట్ చేస్తే ఇప్పటికిప్పుడు ఏమి చేయాలి అనే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-రేసు కేసును అటు ఏసీబీ, ఇటు ఈడీ విచారిస్తున్నాయి. విచారణకు హాజరు కావాలని ఈడీ మాజీ మంత్రికి తెలిపింది. జనవరి 7న తమ ఎదుట హాజరుకావాలని ఈడీ ఇప్పటికే కేటీఆర్‌కు నోటీసు ఇచ్చింది. మంగళవారం తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో తనకు సమయం ఇవ్వాలని ఈడీని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ మెయిల్ పంపారు. హైకోర్టుపై ఉన్న గౌరవంతో.. తీర్పు వచ్చేంత వరకు సమయం ఇవ్వాలని విన్నవించారు. అయితే కేటీఆర్ విజ్ఞప్తిపై ఈడీ అధికారులు స్పందించారు. విచారణకు మరో తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. తీర్పు వెలువడిన నేపథ్యంలో ఈడీ తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి సోమవారం నోటీసులిచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

## తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
## హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

-స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం

-ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన

-సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్



హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

## భూకంప తీవ్రతతో 36మంది మృత్యువాత




న్యూఢిల్లీ,

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా.. మరో 38 మంది త్రీవంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక, ఈ భూ ప్రకంపనలతో భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా స్వల్పంగా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తుంది. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు టాక్. డ్రాగన్ కంట్రీలో భూకంప తీవ్రత 6.8గా నమోదు అయింది. కాగా, నేపాల్‌లో తరచూ భారీ భూకంపాలు వస్తుంటాయి. 2015 ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడంతో దాదాపు 9వేల మంది మరణించారు.

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

-సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం

-అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్



వాషింగ్టన్,

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్విండ్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్దిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ముూలా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక

పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది. మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

(మొదటి తరువాయి)

మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటేన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేేస్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన ఆనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటి తరువాయి)

అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

(మొదటి తరువాయి)

బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

(మొదటి తరువాయి)

వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# సంపాదకీయం

## ఎవరికి వారే ప్రత్యేకం..!

గత నెల 25న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉదయం 8 గంటలకు అనేక మంది నేతలు ఇంకా ప్రవేశించకముందే తెలుగుదేశం అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజ్ ఘాట్‌కు చేరుకున్నారు. ఇంకా పొగమంచు ఢిల్లీని వీడలేదు. దట్టమైన చలిలో నేతలు కోట్లు, మఫ్లర్లు ధరించి అక్కడికి చేరుకోగా చంద్రబాబు సాధారణంగా ఎప్పుడూ ధరించే దుస్తులతో కనపడ్డారు. 'మీరు చలిని అధిగమించినట్లున్నారే, మీనుంచి రాజకీయాలనే కాదు, ఆరోగ్యం గురించి కూడా తెలుసుకోవాలి' అని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా నవ్వుతూ ఆయనను ప్రశ్నించారు. చంద్రబాబును చూడగానే బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా, హోంమంత్రి అమిత్ షా ఆయనను తమ మధ్య కూర్చోబెట్టుకున్నారు. అటల్‌కు నివాళుల కార్యక్రమం అయిపోయిన తర్వాత కేంద్రమంత్రులు, బీజేపీ సీనియర్ నేతలు చంద్రబాబును ఒకరి తర్వాత మరొకరు పలకరించారు. ఆ తర్వాత నడ్డా, అమిత్ షా ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు అదే రోజు మోదీ, అమిత్ షాతో సహా ఆరుగురు మంత్రులను కలుసుకున్నారు. ఒకరిద్దరు కేంద్రమంత్రులు చంద్రబాబును ఢిల్లీలోని ఆయన నివాసానికే వచ్చి కలుసుకున్నారు. ఉదయం 8 గంటల నుంచీ రాత్రి 9 గంటల వరకు ఖాళీ లేకుండా సమావేశాల్లో పాల్గొని హైదరాబాద్ వెళ్లిన చంద్రబాబు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించారని తెలియగానే మళ్లీ ఢిల్లీ తిరిగి వచ్చారు. ఎక్కడా ఆయన అలిసిపోయినట్లు కానీ, వయసు మీద పడినట్లు కానీ కనిపించలేదు. 'మన్మోహన్ సింగ్ ఈ దేశంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఉత్తమ ఆర్థికవేత్తే కాదు. రాజనీతిజ్ఞుడు. వైఎస్ హయాంలో నాకు భద్రతను ఉపసంహరించినా మన్మోహన్ సింగ్ జోక్యం చేసుకుని మళ్లీ భద్రతను కల్పించేలా చూశారు' అని చంద్రబాబు టీడీపీ ఎంపీలకు చెప్పారు ఈ రెండు రోజులు జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు బలమైన ఉనికిని మరోసారి గుర్తు చేశాయి

వాజపేయి, మన్మోహన్ సింగ్ ఇద్దరూ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించినందువల్లే వారి మరణానంతరం కూడా వివిధ పక్షాల గౌరవాన్ని అందుకున్నారు. వాజపేయితో విభేదించినవారు కూడా ఆయన తమను పలకరించినంత మాత్రాన ఆయన ఆకర్షణకు లోనయ్యేవారు. తాను ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సోనియాగాంధీతో కూడా ఆయన సత్సంబంధాలు కొనసాగించారు. గత వారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసినప్పుడు రాజకీయాల్లో ఇలాంటి విశాల హృదయులు, రాజనీతిజ్ఞులు కొరవడుతున్న విషయంపై చర్చ జరిగింది. ప్రస్తుతం వాజపేయి, మన్మోహన్ సింగ్ లాంటి నేతలు లేకపోవడం, ఒకర్నొకరు రాజకీయంగా అంతం చేసుకునే ప్రయత్నాలు చేయడం గురించి చర్చకు వచ్చింది. నిజానికి సంకీర్ణ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అత్యంత కీలకమైన నిర్ణయాలు జరిగాయి. పీవీ నరసింహారావు హయాంలోని సంకీర్ణ ప్రభుత్వమే సంస్కరణలను ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసిందే. చంద్రబాబు కన్వీనర్‌గా ఉన్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో 18 నెలల్లో వడ్డీ రేట్లపై నియంత్రణలు తొలగించడం, పన్నులపై కోత విధించడం వంటి చెప్పుకోదగ్గ సంస్కరణలు జరిగితే, వాజపేయి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో కూడా గ్రామీణ సడక్ యోజన, స్వర్ణ చతుర్భుజితో పాటు అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సర్వశిక్షాఅభియాన్ లాంటి ప్రయోజనకరమైన పథకాలు అమలు అయ్యాయి. నాయకత్వానికి దూరదృష్టి, స్పష్టతా ఉంటే రాజకీయ అస్థిరతకూ బలమైన నిర్ణయాలు అమలు చేయడానికీ సంబంధం ఉండవలసిన పనిలేదు. నాయకులు అంతా ఒకే విధంగా వ్యవహరించాలని ఎక్కడా లేదు. పీవీ, మన్మోహన్ వాజపేయిలతో పోలిస్తే నరేంద్రమోదీ అనుసరిస్తున్న తీరు భిన్నమైనది. అందుకు ప్రధాన కారణం ఆయన హయాంలో పార్టీ పూర్తి మెజారిటీ సాధించడం. పార్టీపైన, ప్రభుత్వంపైనే కాదు మొత్తం వ్యవస్థలపై మోదీ పట్టు బిగించారు. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, పార్టీ తన కేంద్రీకృతంగా నడిచేలా చూశారు. బలమైన నిర్ణయాలు తీసుకోవడమే కాదు, మొత్తం నిర్ణయాలు తీసుకునే క్రమంలో ప్రజాస్వామిక వైఖరి అనుసరించడం లేదన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రత్యర్థులను అణిచివేసేందుకు ఆయన ఏ మాత్రం వెనుకాడబోరనే అభిప్రాయం కల్పించారు. తన చుట్టూ ఉన్నవారిలో తానంటే భయం, భక్తి కనపడేలా చూసుకున్నారు. తాను తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదమైనా వాటిని వెనక్కు తీసుకునేందుకు ఆయన ఏ మాత్రం ప్రయత్నించలేదు. సంచలన, వివాదాస్పద, భావోద్వేగాలు కల్పించే వ్యాఖ్యలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి. నరేంద్రమోదీ లాంటి వ్యక్తులు తమకు అనుకూలంగా, వ్యతిరేకంగా బలమైన శిబిరాలు ఏర్పడేలా చేసుకుంటారు. తద్వారా రెండు శిబిరాల్లోనూ ఆయన పేరే మారుమ్రోగేలా చేసుకుంటారు. ఇద్దరు వ్యక్తులు కలిసి రాజకీయాలు మాట్లాడుకుంటే పదినిమిషాల్లో ఒక్కసారైన నరేంద్రమోదీ పేరు వినిపించక తప్పదు. దేశంలో అనేక మంది నేతలను ఒకే రకమైన దుస్తుల్లో చూడడం ప్రజలకు అలవాటైతే మోదీని రకరకాల దుస్తుల్లో చూడడం కూడా వారికి అలవాటైంది. ఒకసారి తపోముద్రలో కనపడితే మరోసారి నీళ్లలో మునకలు వేస్తూ కనపడడం, మరోసారి నెమళ్లతో ఆడుకుంటూ, ఆవులకు దాణా వేస్తూ దర్శనం ఇవ్వడంలో మోదీకి మోదీయే సాటి. ప్రత్యర్థులపై ఎంత తీవ్రంగా, సైద్ధాంతిక పరిభాషలో విరుచుకుపడగలరో, అదే సమయంలో చాలా అల్పమైన వాఖ్యలు చేసి ఈయన దేశ ప్రధానమంత్రేనా అన్న అనుమానాలు రేకెత్తించడం కూడా మోదీకి అలవాటే. అయినప్పటికీ నరేంద్రమోదీపై ఆయనంటే పార్టీలో అసమ్మతి కానీ రణ గొణ ధ్వనులు కానీ ఏ మాత్రం వినిపించడం లేదు. దీనికి కారణం ఆయన నేతృత్వంలో పార్టీ ఘన విజయాలు చవి చూడడం. గత పదేళ్లలో జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ బలమైన, గుర్తింపు గల నేతగా మోదీ ఆవిర్భవించారు. భారత రాజకీయాల్లో ఇంతటి ప్రభావశీల నాయకుడు కనిపించడం లేదు. ఈ బలమైన నాయకత్వమే ఆయనకు పార్టీలోనే కాక, ఎన్డీఏలోనూ ఆమోదయోగ్యత పెంచేలా చేసింది. నరేంద్రమోదీ శైలినచ్చనివారు కూడా ఆయనతో కలిసి నడిచేందుకు, ఆయన నాయకత్వాన్ని ఆమోదించేందుకు పూనుకున్నారంటే ప్రత్యామ్నాయం లేకపోవడమే కాదు, తమ తక్షణ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనుకోవడం కూడా కారణం. తనతో స్నేహం చేసిన వారిని మోదీ విస్మరించబోరన్నది వారి ప్రగాఢ విశ్వాసం.

# చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!




చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది.

# వికేంద్రీకరణతో సమ అభివృద్ధి




భారత్‌కు విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయిబీ భారతీయ యువజనులేమో మెరుగైన విద్యకు విదేశాలకు వెళ్లుతున్నారు! ఆ విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత అక్కడే ఉపాధి అవకాశాలు అన్వేషించుకుని స్థిరపడుతున్నారు. ఈ రెండు వాస్తవాలు వర్తమాన భారతీయ సమాజ విచిత్ర వైరుధ్యాలు కావూ? ప్రభవిస్తున్న నవ భారతంలో వాణిజ్య, పారిశ్రామిక, సేవా రంగాలలో భారీ పెట్టుబడులతో విదేశీ సంస్థలు ప్రవేశిస్తుండగా, సరైన ఉపాధి, విద్యావకాశాలు లేక భారతీయ యువత విదేశాలకు వెళ్లుతోంది. నెలకు సగటున 450 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. ఇది, నిస్సందేహంగా భారత్ శీఘ్ర పురోగతికి ఒక సూచిక. అయితే నెలకు సగటున రెండు లక్షల మంది ఉపాధి ఆవకాశాలను వెతుక్కుంటూ విదేశాలకు వెళ్లవలసి రావడం తిరోగమనానికి సంకేతమనేది అవిస్మరణీయం. విదేశీ పెట్టుబడులను అత్యధికంగా సాధించే రాష్ట్రం గుజరాత్. అయితే అక్రమ మార్గాల్లో అమెరికాకు వెళు ్లతున్న వారిలో అత్యధికంగా ఉంటున్నవారు గుజరాతీ యువజనులే అన్నది ఒక కఠోర వాస్తవం. అత్యధిక విదేశీ పెట్టుబడులను పొందే దేశం చైనా. చైనా పౌరులు ఎవరూ ఉపాధి వలసలకు స్వదేశ సరిహద్దులు దాటి వెళ్లరు మరి. మౌలిక సదుపాయాల వసతులతో పాటు పరిశ్రమలో పని చేయడానికి అవసరమైన మానవ వనరులు కూడ చాలా అవసరమనే విషయాన్ని భారతీయ పాలకులు విస్మరిస్తున్నారు. తమ యువతకు సాఫ్ట్‌వేర్ శిక్షణ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలు అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ వద్దకు వచ్చే విధంగా చేసుకోవడంలో సఫలమయ్యాయి. ఈ సాఫల్యతను ఇతర రంగాలలోనూ మరింతగా సాధించవలసిన అవశ్యకత ఉంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో దక్షిణాదిలో ప్రథమ స్థానం తమిళనాడుదే అని మరి చెప్పనవసరం లేదు. ఐటితో పాటు ఇతర రంగాలను ఆ రాష్ట్రం వ్యూహాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ ఉత్పాదక రంగంలో విదేశీ పెట్టుబడులు సింహభాగం ఆ రాష్ట్రానికే వెళతాయి. ఈ రంగాలకు అవసరమైన నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అభివృద్ధిపరచి విదేశీ సంస్థలకు అందుబాటులో ఉంచుతుంది. ఈ కారణాన శాంసంగ్‌తో సహా అనేక విదేశీ సంస్థలు తమిళనాడును ఎంచుకుంటున్నాయి. దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ వాహనాలలో దాదాపు సగం వరకు ఒక్క తమిళనాడు నుంచే వస్తున్నాయి. విద్యుత్ వాహనాల ఉత్పత్తిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వియత్నాం కంపెనీ విన్ ఫాస్ట్ రూ. 16 వేల కోట్ల రూపాయల పెట్టుబడికి తమిళనాడునే ఎంచుకున్నది. ఈ ఒక్క పరిశ్రమతో 20 వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. పైగా తమిళనాడులోని విభిన్న ప్రాంతాలలో క్లస్టర్ల ఏర్పాటుతో సమ అభివృద్ధికి ఆస్కారమేర్పడుతుంది. ఐటి నైపుణ్యత అభివృద్ధి ద్వారా అటు పెట్టుబడులు ఇటు ఉపాధి అవకాశాలను పెంపొందించిన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు చమురు రంగంలో పెట్టుబడులతో పాటు పెట్రో కెమికల్స్ విశ్వవిద్యాలయంపై దృష్టి పెట్టారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే అంతగా అనుకూల పరిస్థితులు లేకున్నా ఉత్తరప్రదేశ్‌కు సైతం విదేశీ పెట్టుబడులు భారీగా రావడం గమనార్హం. తెలంగాణ సైతం విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రశంసనీయమైన రీతిలో ముందుకు వెళ్లుతోంది. ఖాళీ ఖజానాతో తాము అధికార బాధ్యతలు స్వీకరించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరుచు ప్రస్తావిస్తుంటారు. ఇది, స్థానిక రాజకీయ కోణంలో అనుకూలిస్తున్నా పెట్టుబడుల దృక్పథంతో పరిశీలిస్తే ప్రతికూలంగా మారే పరిస్థితులు ఉన్నాయి. అయినప్పటికీ తెలంగాణకు విదేశీ పెట్టుబడులు వస్తుండడం హర్షణీయం. గత ప్రభుత్వం తరహా కార్పొరేటీకరణ, ప్రచార అర్భాటం లేకుండా రేవంత్ సర్కార్ ఈ దిశగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో అదానీ పెట్టుబడులను ఒక వ్యాపారాత్మక దృష్టితో చూడాలి కానీ రాజకీయ కోణంతో కాదు.

# తెలంగాణ ఓటర్ల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి..!!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ, ప్రతినిది

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఓటర్ల జాబితా ను తాజాగా ప్రకటించారు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,35,27,925 గా ఉండగా అందులో పురుష ఓటర్ల సంఖ్య 1,66,41,489 గా ఉంది. అలాగే రాష్ట్రంలో మహిళా ఓటర్లు 1,68,67,735 మంది ఉంటె.. థర్డ్ జండర్ ఓటర్లు మాత్రం 2,829 మంది ఉన్నారు. అదే విధంగా రాష్ట్రంలో యువ ఓటర్లు అంటే 18 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 5,45,026 మంది ఉన్నారు. అలాగే సీనియర్ ఓటర్లు అనగా.. 85 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఓటర్ల సంఖ్య 2,22,091 గా ఉంది. ఇక మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఓవర్సీస్ అంటే NRI ఓటర్ల సంఖ్య 3,591 గా ఉంది. అదే విధంగా %ూఔణ% ఓటర్లు 5,26,993 మంది ఉన్నారు. అయితే రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం శేరిలింగంపల్లి. అక్కడ 7,65,982 మంది ఓటర్లు ఉండగా..అత్యల్ప ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా భద్రాచలం 1,54,134 మంది ఓటర్లతో ఉంది.

# బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ దాడి పిరికి పంద చర్య

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్.**



ప్రజా స్వేచ్ఛ, ప్రతినిధి రాజాపేట, జనవరి 7

బిజెపి రాష్ట్ర కార్యాలయం పై, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి నాయకుల పై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజుపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట పట్టణ బిజెపి అధ్యక్షులు సాధన భోజన శంకర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం కాంగ్రెస్ దాడిని పిరికి పంద చర్య గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల రమేష్, గవ్వల సిద్దేశ్వర్, పబ్బోజు శ్రీధర్ సాధబోయిన శంకర్, బీరప్ప కోయ ఉపేందర్, శ్రీహరి, చిందం వేణు, శ్రీహరి, సంగెం వేణు, వెంకటేష్, గణేష్ నాయక్,రంగ నరేష్ గౌడ్, పోచగల్ల బాబు ,నాగపురి బాబు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధురీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

**-రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు**



ప్రజా స్వేచ్ఛ,జనవరి 07 రామన్నపేట ప్రతినిధి

వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే బిజెపి నుంచి సస్పెండ్ చేయాలని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీ ప్రీయాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఆయన వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చున్నారు. నాడు ఇందిరాగాంధి ,రాజీవ్ గాంధీ ,హాయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం వడుతూ రాజకీయంగా, ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఫోటోగ్రాఫర్ కాట్రేగు సంజీవ కు జాతీయ అవార్డు



ప్రజా స్వేచ్ఛ, జనవరి 07 రామన్నపేట ప్రతినిధి

హుస్సేన్ ఖాన్ వ నేషనల్ వర్క్ షాప్ ఒడిస్సా బోండాస్ 05 జనవరి 06వ రెండు రోజులు జరిగిన వర్క్ షాప్ వివిధ రాష్ట్రాల నుండి ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగిందిఅంతరించిపోతున్న గిరిజన జాతి నందు బోండా తెగను వారి యొక్క సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాలపై ఒడిశా రాష్ట్రం పరిసర ప్రాంతాలలో ఫోటో వర్క్ షాప్ నిర్వహించారు దీనికి గౌరవ అధ్యక్షతన హుస్సేన్ ఖాన్ స్వయంగా పాల్గొనడం జరిగింది ఆయనతోపాటు ఏఆర్పిఎస్ ఎఫ్ఆర్పిఎస్ ఏఎఫ్ఐపి ఎఫ్ఐపి మెంబర్స్ వివిధ రాష్ట్రాల నుండి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఫోటో జర్నలిస్టు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు ప్రధాన ఉత్సవంలో మాట్లాడుతూ తీసిన చిత్రాల గురించి వివరిస్తూ కొందరి లోపాలను వివరించి పొరపాట్లను సరి చేసుకుని తరువాతి వర్క్ షాపు నందు కష్టపడి పనితీరును మెరుగుపరచుకోవాల్సిందిగా హుస్సేన్ ఖాన్ వివరించడం జరిగింది.

# ఘట్కేసర్ రైలు వంతెనపనులు వేగవంతం చేయాలి





**-మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేత**

ప్రజా స్వేచ్ఛ,జనవరి 7 ఘట్కేసర్ ప్రతినిధి

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు మేడ్చల్ శాసనసభ్యులు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ని ఆయన నివాసంలో కలిసి ఘట్కేసర్ రైల్వే వంతెన పనులు వేగంగా చేయాలని కాంట్రాక్టర్ కు రావలసిన బిల్లులు తొందరగా ఇప్పించాలని. వంతెన నిర్మాణంలో ఇరువైపులా రోడ్డు వేయించి బస్సు పోయేటట్టు చూడాలని వంతెన నిర్మాణంలో భూములు ఇల్లు కోల్పోతున్న భూ బాధితులకు తక్షణమే వారికి నష్ట పరిహారం ఇప్పించాలని. 60 గజాల ఇంటి నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని. ఉప్పల్ జంక్షన్ నుండి ఘట్కేసర్ ఓ ఆర్ ఆర్ వరకు మెట్రో రైల్ ను విస్తరించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మల్లారెడ్డి తక్షణమే స్పందించి ఆర్థిక శాఖ మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క తో. మరియు ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు తో కలెక్టర్ తో. అక్కడి నుండే ఫోన్లో మాట్లాడడం జరిగింది. వారు కూడా స్పందించి త్వరలో పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు ఎంఎంటీఎస్ రైల్ ను విస్తరించే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడానికి అపాయింట్మెంట్ తీసుకోవడం జరిగింది. త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులను అఖిలపక్ష నాయకులను ముఖ్యమంత్రి దగ్గర కు తీసుకుపోవడానికి ఐక్య కార్యాచరణ కమిటీ మరియు అఖిలపక్ష నాయకులకు ఈ విషయం చెప్పారు. అదేవిధంగా. ప్రభుత్వానికి మరియు అధికారులకు వంతెన పనులు ఆలస్యం కావడానికి గమనించి రిలే నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వానికి అధికారులకు వారిలో చలనం వచ్చేటట్టు చేసిన ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మారెడ్డి ని మరియు సభ్యులను అఖిలపక్ష నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ రైతు సహకార సంఘం డైరెక్టర్ దేశమా రెడ్డి అడ్వకేట్ రాఘవరెడ్డి సిపిఐ సీపీఎం నాయకులు. చింతల యాదయ్య సబితా ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు. బచ్చు ప్రమోద్ గుప్తా డాక్టర్ ములుగురం జంగయ్య బచ్చు నగేష్ గుప్తా పల్లె విజయ్ గౌడ్ ఆలు కమలాకర్ ఎండి సిరాజ్ నాయకులు బిజిలి సదానంద్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

**-ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



ప్రజా స్వేచ్ఛ, జనవరి 7, మెదక్ జిల్లా ప్రతినిధి ( రాము)

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం విశేష కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని, ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ధర్నా చేసే ముందు బిఆర్ఎస్ ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేది

-ఎకరానికి రైతు భరోసా 12 వేల రూపాయలు ఇవ్వడం సంతోషదాయకం.
-దుబ్బాక నియోజకవర్గం లోని పిల్ల కాలువల గురించి పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం.
-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.



**ప్రజా స్వేచ్ఛ,జనవరి 07,దుబ్బాక**
అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ నిన్న బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని తెలిపారు. రైతులకు గౌరవ ముఖ్యమంత్రి రైతు భరోసా కింద ఎకరానికి 12,000 ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. అలాగే భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఇవ్వడం హర్షించేదగ్గ విషయమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆర్థిక విధ్వంసం ద్వారానే ఈరోజు రైతులకు 15000 కాకుండా 12000 రూపాయలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో సంపదను సృష్టించి పేదలకు పంచడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలిపారని తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల భాగస్వామ్యంతో మల్లన్న సాగర్ ను నిర్మిస్తే ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వడానికి గత ప్రభుత్వం కాలువలు తీయలేని అసమర్థులని అలాగే పక్కనున్న సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు ప్రధాన కాలువల ద్వారా నీళ్లు తీసుకుపోయి అక్కడ పిల్ల కాలువలను కూడా పూర్తిచేసి నీరు అందించిన చరిత్ర మరిచిపోయిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రోజు దుబ్బాక పిల్ల కాలువలు గుర్తుకు రావడం హాస్యాస్పదమని తెలిపారు. రైతులు ఎవరు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని తెలిపారు. గతంలో ఇక్కడ ప్రాంత రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని స్వయంగా అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు గారు, ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి గారు చెప్పి ఇవ్వలేరని రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దుబ్బాక రైతాంగానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్, ఏలూరి కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దుజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కడవెరుగు నాగరాజు, ఉప్పరి యాదగిర, మధుగని వెంకట్ యాదవ్, బోయిని పరశురాములు, ధ్యావర మైపాల్ యాదవ్, గౌరిమిండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తనకల్లు మండలం లో రెవిన్యూ సదస్సు ఏర్పాటు



**తనకల్లు జనవరి 7 ప్రజా స్వేచ్ఛ,**
తనకల్లు మండలం లో రెవిన్యూ సదస్సు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో భూమి సమస్యలు పరిష్కారం చేయాలని ఇది ప్రభుత్వం యొక్క తీర్మానం అని తెలిపారు.తనకల్లు పంచాయతీ లో భూములు మిస్ మ్యాచ్ లు చాలా ఉన్నాయని తెలిపారు .మీ భూ సమస్య పరిష్కారానికి మేము సాగులోకి వచ్చి తగిన పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే తనకల్లు మండలం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కలిసిగట్టుగా చేసుకోవాలని కోరారు .గ్రామంలో వీది దారులకు ఆటంకం కలగకుండా చూసుకోవాలి అని తెలిపారు. ఏంఆర్ఓ తో పాటు వీఆర్వో పల్లగొనారు .

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ప్రజలకు అవగాహన.



**ప్రజా స్వేచ్ఛ, 07 జనవరి మెదక్.**
మెదక్ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హల్ లో రోడ్ భద్రత కమిటీ కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమర్ రెడ్డి స అన్మావేశం నిర్వహించారు.జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ. పి. ఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**ప్రజా స్వేచ్ఛ జనవరి 07 మెదక్**
సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలన పై ధరణి,ల్యాండ్ కేసులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు, సంబంధిత అంశాలపై తాసిల్దారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, సంబంధిత తాసిల్దార్లు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం ..

**ప్రజా స్వేచ్ఛ,జనవరి 07, మెదక్ :**



మెదక్ పట్టణ భరోసా కేంద్రంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాలు ద్వారా బాధితులు కోర్టుకి రాకుండా తమ వాంగ్మూలంను నేరుగా భరోసా సెంటర్ నుండి కోర్టుకి నివేదించవచ్చని ,ఇక నుండి పోక్సో కేసు బాధితులు అందరూ ఇక్కడి నుండే తమ సాక్షాలను కోర్టుకి తెలియజేస్తారన్నారు .ఈ కార్యక్రమం పిల్లల న్యాయ ప్రక్రియలో వారి సౌకర్యాన్ని మరియు గౌరవాన్ని ప్రాధాన్యతగా భావిస్తూ, సురక్షితమైన, మద్దతు కల్పించే వాతావరణాన్ని అందిస్తుందన్నారు.అనంతరం ఎస్పీ భరోసా సిబ్బంది పనితీరును పరిశీలించి వారికి తగు సూచనలు చేయజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ మహేందర్, డిసిఆర్బి ఇన్స్ పెక్టర్ మధుసూదన్ గౌడ్ మరియు ఎస్బి ఇన్స్ పేక్టర్ సందీప్ రెడ్డి , భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సౌమ్య మరియు లీగల్ అడ్వైజర్స్ శ్వేత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తంతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

పెట్రోల్ పంపులో ఫైర్ సిబ్బంది అవేర్నెస్ ప్రోగ్రాం



**ప్రజా స్వేచ్ఛ,జనవరి 07,దుబ్బాక**



అగ్నిమాపకంతో అప్రమత్తంగా ఎలా ఉండాలో పెట్రోల్ పంపులో ఫైర్స్ సిబ్బందికి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కమలాకర్ అన్నారు, మంగళవారం దుబ్బాక పట్టణంలోని శిశిర పెట్రోల్ బంక్ లో అగ్ని ప్రమాదాల నివారణపై బంకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బంకులో ప్రమాదాలు చోటు చేసుకుంటే తక్షణమే స్పందించాల్సిన తీరు. నియంత్రించే విధానాలపై అవగాహన కల్పించామన్నారు. స్థానిక వనరులతో ప్రమాదాన్ని ఎలా నివారించాలో వివరించామన్నారు. నూతనంగా నిర్మించిన శిశిర పెట్రోల్ పంపులు వచ్చే కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు పంపు యజమానులకు సూచనలు తెలియజేశారు. పెట్రోల్ పోస్తున్న సమయంలో కానీ ఎవరైనా సిగరెట్ సేవిస్తున్న సమయంలో మంటలు చెలరేగినట్లు అయితే వాటిని ఎలా ఆర్పాల్లో ఫైర్ సిబ్బంది వినోద్. నరేందర్. ప్రభాకర్. శ్రీధర్. పెట్రోల్ పంపు సిబ్బంది యాజమాన్యం పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి వెండి తొడుగు కలిగిన రుద్రాక్ష మాల

**షాద్ నగర్ జనవరి 7 ప్రజా స్వేచ్ఛ,**
వాసవి కన్యకపరమేశ్వరి పంచాయత క్షేత్రం లోని గణపతి స్వామి వారికి నాగిళ్ళ భవాని ప్రసాద్ దంపతులు వెండి తొడుగు కలిగిన రుద్రాక్ష మాల పూజ అనంతరం స్వామి వారికి అలంకరించుట జరిగినది ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ యాదగిరి ప్రధాన కార్యదర్శి కల్వ మురళి, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి సంగమేష్, వ్యాపారవేత్త మలిపెద్ది శ్రీనివాస్, వెంకటేష్ చంద్రశేఖర్ వజ్రాలింగం తదితరులు పాల్గొన్నారు

# రౌడీల్ల రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్

**ప్రజా స్వేచ్ఛ, :దుబ్బాక,జనవరి 7**




నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయపరచడాని తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతాం.సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిచ్చి వేషాలు పనిచేయవు.పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ సమావేశంలో నాయకులు OBC మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సంకోజి ప్రవీణ్ కుమార్, గొల్లశ్రీకాంత్, రమేష్ రెడ్డి, సంపంగి అశోక్, కారం కంటి రాజు, భరత్ చారి తదితరులు పాల్గొన్నారు..

# బిజినెస్

## రూ.6999లకే మోటో జీ 05 స్మార్ట్ ఫోన్..

### ఇవీ స్పెసిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసెసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 -మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలు వీడియో కాల్స్ చేయడానికి 8- మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది.మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లేమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్ ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.

## ఇక వెండి ఆభరణాలపై కూడా హాల్‌మార్కింగ్!

### -దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం



వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కన్స్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారువెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు

## రూపాయి బలహీనంతో బంగారం.. వెండి ధగధగలు..!



ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ధగధగ మెరిశాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల తులం బంగారం రూ.700 వృద్ధి చెంది రూ.79,700లకు చేరుకున్నది. సోమవారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.79 వేల వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1300 పుంజుకుని మూడు వారాల గరిష్ట స్థాయి రూ.92,000 వద్ద స్థిర పడింది. సోమవారం కిలో వెండి ధర రూ.90,700 వద్ద నిలిచింది.ఇక 99.5శాతం స్వచ్ఛత గల బంగారం ధర మంగళవారం రూ.700 వృద్ధితో రూ.79,300 వద్ద ముగిసింది. సోమవారం రూ.78,600 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.122 పెరిగి రూ.77,280లకు చేరుకున్నది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.551 పుంజుకుని రూ.91,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.28 శాతం వృద్ధితో 2654.90 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.73 శాతం పెరిగి 30.81 డాలర్లకు చేరిందొ

## బీజీటీలో షమీ ఉంటే లెక్క వేరే ఉండేది

### -షమీని ఆసీస్ టూర్ కు తీసుకొస్తే బాగుండేది
### -బీసీసీఐపై మాజీ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం



ప్లేయర్ల ఫిట్ నెస్ పై బీసీసీఐ వ్యవహార ధోరణిని మాజీ కోచ్ రవి శాస్త్రి కడిగిపారేశాడు. ముఖ్యంగా స్టార్ పేసర్ మహ్మద్ షమీ.. గాయం కారణంగా సుదీర్ఘంగా క్రికెట్ కు దూరంగా ఉండటం ఏంటని ప్రశ్నించాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఇన్నాళ్లుగా షమీతో ఏం చేస్తున్నారని అడిగాడు. నిజానికి బోర్డర్- గావస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా షమీ ఉంటే కథ వేరేగా ఉండేదని చాలామంది అభిప్రాయ పడ్డారు. సిరీస్ సగం ముగిసిన తర్వాత షమీని పిలిపించాలని కూడా డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే బీసీసీఐ ధోరణితో ఆటగాళ్ల పునరావాసంపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయని శాస్త్రి విమర్శించాడు. ఆటగాళ్ల గాయాల అప్డేట్ పై ఇంత గోప్యం ఎందుకని, ఎప్పటికప్పుడు అప్డేట్ ఇవ్వాలని సూచించాడు. నిజానికి 2023 ప్రపంచ కప్ వన్డే ఫైనల్ తర్వాత చీలమండ గాయంతో షమీ జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఏడాది తనకు శస్త్ర చికిత్స కూడా జరిగింది. అప్పటి నుంచి షమీ కోలుకుంటూనే ఉన్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. అయితే రిహాబిలిటేషన్ ను జట్టుతో పాటే కొనసాగించి ఉంటే బాగుండేదని శాస్త్రి అభిప్రాయ పడ్డాడు. అతడిని టీమిండియాతో పాటు ఆసీస్ టూర్ కు తీసుకొచ్చి, ఎప్పటికప్పుడు మోనిటర్ చేస్తే మంచి ఫలితాలు ఉండేవని వ్యాఖ్యానించాడు. అంతర్జాతీయ ఫిజియోలతో కలిసి ఈ విషయంలో ఇంకాస్త మెరుగ్గా వర్కౌట్ చేసి ఉంటే బాగుండేదని పేర్కొన్నాడు. షమీ లేని లోటు బీజీటీలో స్పష్టంగా కనిపించిందని వ్యాఖ్యానించాడు. బుమ్రాకు తోడుగా అతనుంటే ఫలితాలు వేరేగా వచ్చేవని పేర్కొన్నాడు. ఇక షమీ లేని లోటుతో బౌలింగ్ భారం బుమ్రా, సిరాజ్ లపైనే పడింది. ఇద్దరు సిరీస్ లో చెరో 150కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశారు. ఇక ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అయితే ఒక అడుగు ముందుకేసి నాలుగో టెస్టు నుంచి షమీని ఆడిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. అప్పటికే జట్టులో బుమ్రా, సిరాజ్ ఉన్నారని వారికి తోడుగా షమీ ఆడేవాడని, రోజుకు కొన్ని ఓవర్లు చొప్పున అతడితో బౌలింగ్ వేస్తే బాగుండేదని, నితీశ్ రెడ్డి రూపంలో బ్యాకప్ పేసర్ కూడా అందుబాటులో ఉన్నాడని గుర్తు చేశాడు. ఈ సిరీస్ లో సిరాజ్ ఎంతో కష్టపడినప్పటికీ, అతనికి లక్కు కలిసి రాలేదని పేర్కొన్నాడు. అదే షమీ కూడా తోడుంటే టీమిండియాకు చాలా హెల్ప్ అయ్యుండేదని, బుమ్రా కూడా మధ్యలో గాయాల బారిన పడకుండా షమీ సలహాలు ఇచ్చేవాడని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ తప్పుడు ప్రణాళికలకు మూల్యం చెల్లించుకుంది. ఐదు టెస్టుల సిరీస్ ను 1-3తో చేజార్చుకుంది. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.

## రోహిత్, విరాట్‌కు మద్దతు ప్రకటించిన యువరాజ్ సింగ్..!



ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఓటమి తర్వాత టీమిండియా ఆటగాళ్లపై మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆటగాళ్లకు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్‌పైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. గత కొన్ని నెలలుగా టెస్టు ఫార్మాట్‌లో భారత్ ఓడిపోతూ వస్తున్నది. న్యూజిలాండ్‌పై స్వదేశంలో టీమిండియా 0-3 తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. స్వదేశంలో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి క్లీన్‌స్వీప్. అదే సమయంలో పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత్ 1-3 తేడాతో ఓటమిపాలైంది.రెండు సిరీస్‌లో ఓటమికి బ్యాటింగ్‌లో రాణించకపోవడమే కారణమని మాజీలు ఆరోపించారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీని లక్ష్యంగా చేసుకున్నారు. యువరాజ్ మాట్లాడుతూ.. తన వరకైతే న్యూజిలాండ్‌తో టెస్టుల్లో ఓడిపోవడం మరింత బాధాకరమని పేర్కొన్నారు. స్వదేశంలో 3-0 తేడాతో సరికాదన్నారు. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోవడం ఇప్పటికీ ఆమోదయోగ్యమైందేనని.. ఎందుకంటే గతంలో రెండుసార్లు గెలిచారని.. ఈ సారి దురదృష్టవశాత్తు టీమిండియా ఓడిపోయిందన్నారు. గత కొన్నేళ్లుగా ఆస్ట్రేలియా జట్టు ఆధిపత్యం కొనసాగిస్తుందని.. ఇది తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ సెంచరీ చేసినా.. తొమ్మిది ఇన్నింగ్స్‌లో కలిపి 190 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ శర్మ ఐదు ఇన్నింగ్స్‌లో 31 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరిపైనే విమర్శలు చేయడం అన్యాయమని యూవీ పేర్కొన్నారు. గతంలో వారిద్దరు సాధించిన విజయాలను మర్చిపోతున్నారని.. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో భారత్ బలంగా పునరాగమనం చేస్తుందని స్పష్టం చేశారు.

# స్పోర్ట్స్

## తమీమ్ ఇక్బాల్ అద్భుతమైన ఇన్నింగ్స్

### 48 బంతుల్లో 86 పరుగులతో అజేయ ఇన్నింగ్స్



బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం టీ20 లీగ్ హవా నడుస్తోంది. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో సహా ప్రపంచంలోని అనేక మంది ఆటగాళ్ళు పాల్గొంటున్న టీ20 లీగ్ అక్కడ తుది స్థాయికి చేరుకుంది. జనవరి 6న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రెండు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అందులో ఒక జట్టు కెప్టెన్ 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్ ఫార్చ్యూన్ బరిషల్ వర్సెస్ దర్బార్ రాజ్‌షాహీ జట్టు మధ్య జరిగింది. ఫార్చ్యూన్ బారిసల్ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌కు 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్‌లో తమీమ్ అనుభవం అతని జట్టుకు చాలా ఉపయోగకరంగా మారింది. దాని కారణంగా అతని జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తమీమ్ ఇక్బాల్ తన జట్టుకు ద్విపాత్రాభినయం చేసి ముందుండి నడిపించాడు. ఓపెనర్‌గా వచ్చిన అతను తన జట్టు కోసం మ్యాచ్‌ను ముగించాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడుతూనే, కెప్టెన్‌గా తన బాధ్యతను కూడా నెరవేర్చాడు. తమీమ్ ఇక్బాల్ రాజ్‌షాహీ జట్టుపై ఫార్చూన్ బరిషల్‌కు సిక్సర్‌తో విజయాన్ని అందించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజ్‌షాహి జట్టు ఫార్చూన్ బరిషాల్‌పై 20 ఓవర్లలో 169 పరుగుల విజయలక్ష్యంతో నిర్దేశించుకుంది. దీనిని ఛేదించేందుకు బ్యాటింగ్ ప్రారంభించిన తమీమ్ ఇక్బాల్ 48 బంతుల్లో 86 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. 179 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. తమీమ్ బ్యాట్ నుంచి వచ్చిన మూడో సిక్సర్ జట్టు గెలుపు స్క్రిప్ట్‌ను రచించింది. బంగ్లాదేశ్ దిగ్గజ ఆటగాళ్లలో తమీమ్ ఇక్బాల్ పేరు కూడా ఉంది. అతను తన దేశం తరపున అత్యధిక పరుగులు, అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్. బంగ్లాదేశ్ సీనియర్ జట్టు తరపున క్రికెట్ ఆడడమే కాకుండా, మరో 15 జట్లకు క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. అందులో ఒకటి ఫార్చ్యూన్ బరిషల్.






# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకెవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు

# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్


టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంఛైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.



# బాలీవుడ్ డెబ్యూపై కీర్తి కామెంట్..

## ఆ బ్యూటీకి థ్యాంక్స్..

బాలీవుడ్ డెబ్యూ విషయంలో కీర్తి సురేష్ మాత్రం చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. నార్త్‌లో తొలి సినిమాను ప్రస్టీజియస్‌గా తీసుకున్న ఈ బ్యూటీ, ఆ సినిమా ప్రమోషన్స్‌లోనూ కీ రోల్ ప్లే చేశారు. పెళ్లి తరువాత వారం రోజులు కూడా బ్రేక్ తీసుకోకుండా పసుపు తాడుతోనే ప్రమోషన్స్‌లో కనిపించారు. దీంతో కీర్తి డెడికేషన్‌కు బాలీవుడ్ జనాలు ఫిదా అయ్యారు. పెర్ఫామెన్స్ విషయంలోనూ బాలీవుడ్ కోసం తన కంఫర్ట్ జోన్‌ను దాటి నటించారు కీర్తి సురేష్. సౌత్‌లో ఎక్కువగా ట్రెడిషనల్ రోల్స్‌లోనే కనిపించిన కీర్తి సురేష్ నార్త్‌లో మాత్రం గ్లామర్ రోల్‌లో అదరగొట్టారు. కథ పరంగా పెద్దగా బోల్డ్ సీన్స్ లేకపోయినా... సాంగ్స్‌లో అదిరిపోయే రేంజ్‌లో గ్లామర్ షో చేశారు కీర్తి. ఆ తరువాత ప్రమోషన్ ఈవెంట్స్‌లోనూ అల్ట్రా గ్లామర్స్ లుక్స్‌లో అదరగొట్టారు. రీసెంట్ ఇంటర్వ్యూలో తన బాలీవుడ్ డెబ్యూ గురించి మాట్లాడిన కీర్తి సురేష్, తనకు నార్త్?లో ఛాన్స్ రావడానికి రీజన్ ఎవరో రివీల్ చేశారు.బాలీవుడ్‌లో తెరి రీమేక్ ప్రపోజల్ వచ్చినప్పుడు ఆ సినిమాలో నటించిన సమంత హిందీ వర్షన్‌కు కీర్తీ సురేష్ పేరును సజెస్ట్ చేశారట. ఈ విషయాన్ని స్వయంగా రివీల్ చేసిన కీర్తి సురేష్ సమంతకు థ్యాంక్స్ చెప్పారు.నార్త్‌లో కీర్తి చేసిన రోల్‌ను ఒరిజినల్ లో సమంత ప్లే చేశారు. సామ్ చేసిన క్యారెక్టర్ తనకు ఎంతో ఇష్టమన్న కీర్తి సురేష్, రీమేక్ ప్రపోజల్ తన దగ్గరకు వచ్చినప్పుడు ముందు భయపడ్డానని గుర్తు చేసుకున్నారు. ఫైనల్‌గా బాలీవుడ్ లో బిగ్ ప్రాజెక్ట్‌తో అవకాశం రావటంతో ఫ్యూల్ హ్యాపీగా ఉన్నారు ఈ బ్యూటీ..



# ఆ నోటీసులు అవాస్తవం

## ప్రకటన విడుదల చేసిన చంద్రముఖి నిర్మాణ సంస్థ

లేడీ సూపర్ స్టార్ నయనతారకు చెందిన డాక్యుమెంటరీ వివాదంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చంద్రముఖి నిర్మాతలు నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారంటూ నిన్నటి నుంచి తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'చంద్రముఖి' చిత్రంలోని కొన్ని సన్నివేశాలను వాడుకున్నందుకు నయన్ సహా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు రూ.5 కోట్లు చెల్లించాలంటూ లీగల్ నోటీసులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలపై 'చంద్రముఖి' సినీ నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ తాజాగా స్పందించింది. నయన్‌కు తాము ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని సదరు నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని సన్నివేశాలను తమ పర్మిషన్ తీసుకొనే వినియోగించుకున్నారని స్పష్టం చేసింది. మొత్తం 17 సెకన్ల సన్నివేశాలను రౌడీ పిక్చర్స్ సంస్థ వాడుకోవచ్చని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు గతేడాది నవంబర్‌లో జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను మీడియాకు విడుదల చేసింది. ఈ ఎన్వోసీని మనోబాల విజయబాలన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

# శ్రీలీల, సాయి పల్లవి బాలీవుడ్ డెబ్యూ.. ఏ సినిమాలతో అంటే.?



హిందీ సినిమా అంటే ఒకప్పుడున్న క్రేజ్ అయితే లేదిప్పుడు. ఎందుకంటే టాలీవుడ్ నుంచే ఇండియన్ సినిమాను రూల్ చేస్తున్నారు మన హీరోలు. హీరోయిన్లు డా అంతే. ఇప్పటికే సమంత, రష్మిక మందన్న సహా చాలా మంది హీరోయిన్లకు పాన్ ఇండియన్ ఇమేజ్ వచ్చేసింది. ఇప్పుడు శ్రీలీల, సాయి పల్లవి కూడా ఇదే ట్రై చేస్తున్నారు. శ్రీలీల ప్రస్తుతం తెలుగులో రాబిన్ హుడ్‌తో పాటు మాస్ జాతర, ఉస్తాద్ సినిమాల్లో నటిస్తున్నారు. తమిళంలో శివకార్తికేయన్ సినిమాకు సైన్ చేసారు. ఇక హిందీలో వరుణ్ ధావన్ సినిమాకు సైన్ చేసినా.. తర్వాత ఈమె ప్లేస్‌లో పూజా హెగ్డే వచ్చారు.కరణ్ జోహార్ ధర్మా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ 2025లోనే ఉండబోతుందని తెలుస్తుంది. అయితే ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి చుడాలిక సరేలే శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ ఎలా జరగనుందో అని. సాయి పల్లవి అయితే పూర్తిగా బాలీవుడ్‌పైనే ఫోకస్ చేసారు. ప్రస్తుతం తెలుగులో నాగ చైతన్యకి జోడిగా తండేల్‌లో నటిస్తున్న ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో రామాయణ్‌లో సీతగా నటిస్తున్నారు. ఇది 2 భాగాలుగా రాబోతుంది.2026, 2027 దివాళికి ఈ రామాయణ్ మూవీ 2 పార్ట్స్ విడుదల కానున్నాయి. అలాగే అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా డెబ్యూ కానున్న సినిమాతో 2025లోనే బాలీవుడ్‌కు పరిచయం కానున్నారు సాయి పల్లవి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492